మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY 18.8.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 8+8+4+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 8+8+4+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 74 ‖ వెల (Price) రూ.8.00

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# తాకట్టుకు ఐఎంజీ భూములు!

## 450 ఎకరాలను తాకట్టు పెట్టి 20 వేల కోట్ల సమీకరణకు రేవంత్ సర్కార్ యత్నం



- 21ఏండ్ల పోరాటంతో భూములు ప్రభుత్వ స్వాధీనం
- వాటికిప్పుడు టీజీఐఐసీ ద్వారా ప్రైవేటు బ్యాంకులకు బాండ్లు
- గచ్చిబౌలిలోని 400 ఎకరాలతో మరో 30 వేల కోట్లు
- ఎఫ్ఆర్‌బీఎం పరిధిలోకి రాకుండా సేకరణకు యత్నం
- మొత్తంగా రూ.50 వేల కోట్ల సమీకరణకు వ్యూహం
- హామీల అమలుకు రేవంత్ సరారు పడరాని పాట్లు

*రాష్ట్ర ప్రభుత్వం రుణ సేకరణకు అనేక మార్గాలను అన్వేషిస్తున్నది. ఒకవైపు ఎఫ్ఆర్‌బీఎం పరిమితికి లోబడి ఉండే రుణాలను పూర్తిగా తీసుకోవడంతోపాటు మరోవైపు ఎఫ్ఆర్‌బీఎం పరిధిలోకి రాకుండా ఉండేందుకు ప్రైవేటు బ్యాంకులకు ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి భారీఎత్తున రుణ సమీకరణకు ప్రయత్నిస్తున్నది.*

*తాజాగా ఎఫ్ఆర్‌బీఎం పరిధిలోకి రాకుండా విలువైన భూములను తాకట్టు పెట్టి మరో రూ.20 వేల కోట్లను సమీకరించేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) ద్వారా పెద్ద ఎత్తున రుణ సమీకరణకు ప్రయత్నాలు ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం.. రుణాలు ఇప్పించే బ్రోకరేజీ సంస్థలను కూడా సంప్రదిస్తున్నది.*

*టీజీఐఐసీ ద్వారా బుద్వేల్‌తోపాటు హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న పలు భూములను తాకట్టు పెట్టి రూ.10 వేల కోట్లు సమీకరించేందుకు ఇప్పటికే టెండర్ల ప్రక్రియను ప్రారంభించింది. అయితే, అలవి కాని హామీలు ఇచ్చిన రేవంత్ సర్కారుకు ఆ రుణాలు సరిపోవు. దీంతో ప్రత్యామ్నాయాల అన్వేషణ చేపట్టింది.*

హైదరాబాద్, ఆగస్టు 17(నమస్తే తెలంగాణ): ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు సర్కార్ ఐఎంజీ భారత్‌కు కేటాయించిన భూములను గత ప్రభుత్వాలు న్యాయపోరాటం చేసి రక్షించాయి. ముఖ్యంగా గత కేసీఆర్ ప్రభుత్వం సుప్రీంకోర్టు, హైకోర్టుల్లో బలంగా వాదించి ఆ భూములు తెలంగాణ ప్రజలకు దక్కేలా చేసింది. న్యాయస్థానాల్లో 21 ఏండ్లుగా ఉన్న కేసుల పీటముడి తెగడంతో ఇప్పుడు ఆ భూములు ప్రభుత్వ స్వాధీనంలోకి వచ్చాయి. ఇందులో 450 ఎకరాల భూమి టీజీఐఐసీ పరిధిలో, మరో 400 ఎకరాలు రెవెన్యూ శాఖ ఆధీనంలో ఉన్నాయి. ఆరు గ్యారెంటీలు అమలు చేసేందుకు ఆపసోపాలు పడుతున్న రేవంత్ రెడ్డి సర్కారు కన్ను ఇప్పుడు ఈ భూములపై పడింది. రంగారెడ్డి జిల్లా పరిధిలోని కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాలు, › 4వ పేజీలో

## జలమండలి ఈడీపై బదిలీ వేటు

సుంకిశాల ఘటనలో సత్యనారాయణ ప్రమేయం

ప్రాథమిక నిర్ధారణ అనంతరం ట్రాన్స్‌ఫర్ › 4



## కదం తొక్కిన వైద్యులు

కోల్‌కతాలో వైద్యురాలి హత్యాచార ఘటనపై పెల్లుబికిన నిరసనలు

రాష్ట్రవ్యాప్తంగా వైద్యసేవలు బంద్

పాల్గొన్న ప్రజాప్రతినిధులు › 4





